## పుట్టినరోజు వేడుకలకు హాజరై చల్లా కానుక అందజేసిన కార్పొరేటర్




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ ధర్మారం కి చెందిన చీకటి శృతి - విక్రమ్ ల కుమార్తె చి మహాన్సా (maahanssa) పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కానుక అందజేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాసం కృష్ణ, ఎనబోతుల యుగంధర్, గోదాసి సదానందం, రాజు, శివ,బండి కరుణాకర్, కంప రాజేందర్, సుంకరి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు, బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే తో కలసి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గల గ్రేటర్ వరంగల్ లోని 13వ డివిజన్‌లో పలు పథకాల క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, శానిటేషన్, అంతర్గత రహదారులు, జంక్షన్ల అభివృద్ధి, స్మశాన వాటికలు, వీధి దీపాలు తదితర అంశాలపై డివిజన్ల వారీగా అధికారులతో కూలంకషంగా సమీక్షించి సమర్ధంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో నీరు నిలవకుండా మొరం పోయించిన ఎమ్మెల్యే




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల లోతట్టున ఉండడం వల్ల కొద్దిపాటి వర్షానికే పాఠశాల కాంపౌండ్ లో వర్షపు నీరు నిలవడం జరిగేది. వర్షపు నీరు నిలవడం ద్వారా విద్యార్థులు పాఠశాల లోనికి వెళ్లడానికి దారి ఉండేది కాదు, పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న వర్షం కురిసిన పాఠశాల కాంపౌండ్ లో వర్షపు నీరు నిలవడం వల్ల పాఠశాల లోకి వెళ్లడానికి దారి లేక రోజు గోడ దూకి తరగతి గదిలోకి వెళ్లేవారు, ఉపాధ్యాయులు కూడా అదే విధంగా వెళ్లేవారు, విషయాన్ని స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లడం తో వారు వెంటనే స్పందించి తన సొంత నిధుల నుండి సుమారు 50 టిప్పర్ల మొరం పోయించగా పాఠశాల కాంపౌండ్ లో నీరు నిలవకుండా చేశారు. ఈ సమస్యపై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు అధికారులకు, అప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు సమస్య గురించి తెలిసిన వెంటనే స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు వెంటనే పాఠశాల సమస్యను పరిష్కరించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



**మహేశ్వరం, అక్టోబర్ 25( నినాదం న్యూస్):** కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు, పండుగలు, సంకల్పమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గ ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామపంచాయతీకి చెందిన ఇస్లావత్ సోములా నాయక్ కు రూ.39 వేలు, సభావట్ వెంకట్ కు రూ.36 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఎమ్మెల్యేకు బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి నిరుపేదల కుటుంబానికి, జర్నలిస్టులకు అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలోని తీర్చిదిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేని పేర్కొన్నారు. పథకాలు ప్రతి ఒక్కరికి చేరే చేరే విధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషి పట్టుదల, అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు, జర్నలిస్టులకు ప్లాట్లు, దళిత బంధువు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి అనేక పథకాలు ప్రతి కుటుంబానికి ఏదో విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు దీపావళి పండుగలు ఆనందంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఫలాలు రాని వాళ్లకు నేనున్నానని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ యువసేన జిల్లా నాయకులు విజయరాథోడ్, జగన్ రాజ్ కుమార్, కిషన్, ప్రశాంత్, రఘు, లక్ష్మణ్ బద్రు కళ్యాణ్ కౌశిక్
స్థానికులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భగవాన్ ఫౌండేషన్ ఆశ్రమం స్థాపన స్లాబ్ ప్రారంభించిన చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** ప్రపంచ దేశాల ప్రఖ్యాతి గాంచిన భగవాన్ ఫౌండేషన్ ఆశ్రమం స్థాపన స్లాబ్ కు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ప్రారంభించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని చైర్మన్ కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భక్తుల స్నేహితులు బంధువులు మిత్రులు పెద్దలు సభ్యుల మధ్య ఆశ్రమం అభిషేకం ప్రత్యేక పూజలు స్వామివారి దర్శించుకొని పూజ తీర్థప్రసాదాలు మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లుగా చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. దసరా, బతుకమ్మ , దీపావళి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్ఛారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అడ్వాన్సుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రధాన అర్చకులు, జనసేన అధ్యక్షులు సభావట్ రవి నాయక్, రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు కేతావత్ పుష్ప రాణి, ప్రత్యేక భక్తులు రూప్ సింగ్, తారా సింగ్, కిషన్ సింగ్ , కేతావత్ మాన్యా నాయక్, అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# డిసెంబర్ నెలలోగా డబుల్ బెడ్ రూమ్

- ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల, అక్టోబర్ 25(నినాదం న్యూస్):** జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూకపల్లి లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని, అదే విధంగా అధికారులు క్యూబింగ్ చేయాలని సూచించారు. అధిక లేబర్ ను సమకూర్చుకుని డిసెంబర్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఈఈ పి.ఆర్. రెహమాన్, అశోక్ రెడ్డి హౌజింగ్, డిప్యూటీ ఈ ఈ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తహసీల్దార్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 12వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి ),అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో 12 వ రోజు శుక్రవారం సైతం అన్నదానం కొనసాగింది.. దాతల సహకారంతో 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని దాతలు ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు దేవాలయ కమిటీని సంప్రదించవలసిందిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. కార్యక్రమంలో పందిరి వీరయ్య , గాదం లింగయ్య, నల్ల చర్ల రామకృష్ణ, గవిని రామకృష్ణ, ఐతన బోయిన వెంకటేశ్వర్లు, ఈదుల రాజేష్ దండు రమేష్, 350 మంది అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు

## యాదవ సంఘం ఎన్నికల సమావేశాన్ని విజయవంతం చేయండి

**చింతపల్లి, అక్టోబర్ 25 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ సాయి సుమంగళి గార్డెన్ లో ఈ నెల 27 న నిర్వహించనున్న మండల అఖిలభారత యాదవ సంఘం ఎన్నికల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ శుక్రవారం కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో యాదవ సోదరులు తరలివచ్చి యాదవ సంఘం నూతన కమిటీని ఎన్నికను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్ల వెంకటయ్య యాదవ్,దాసరి శ్రీనివాస్ యాదవ్ ,శివర్ల రమేష్ యాదవ్,పల్ల వెంకటయ్య యాదవ్,గుణమోని కొండల్ యాదవ్,దాసరి నిరంజన్ యాదవ్, బి.రాములు యాదవ్,ముడిగ వెంకటయ్య యాదవ్,దాసరి రాజు యాదవ్, గంగల వెంకటయ్య యాదవ్,గొడుగు శ్రీనివాస్ యాదవ్, మడమ్ వెంకటయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్,బినమోని సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంజీగోండు విద్యార్థుల ట్యూషన్ ఫీజు చెల్లింపు



**బెల్లంపల్లి అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న రాంజీగోండు విద్యార్థులకు సంబంధించిన ట్యూషన్ ఫీజుల చెక్కును శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ రాంజీ గోండు విద్యార్థి నిలయం గిరిజన విద్యార్థులకు 2024,25 విధ్యా సంవత్సరానికి సంబంధించిన ట్యూషన్ ఫీజు చెక్కు కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు అడవి గిరిజన పుత్రులు విధ్యను అభ్యసించడానికి తమ సింగరేణి యాజమాన్యం బాధ్యతగా తమవంతు సహాయ సహకారాలు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసీఫ్,గౌరవ అధ్యక్షులు కొడిప్యాక విద్యాసాగర్,కార్యదర్శి కాసర్ల తిరుపతి,కోశాదికారి సూరం లక్ష్మి నారాయణ,నిలయ ప్రముఖ్ కొమురం రఘుపతి,ప్రదానాచార్యులు శ్రీమతి ఇంగు భాగ్యలక్ష్మి,ఆచార్యులు పెనుగొండ మమత,కొలుగూరి సౌజన్య,తుత్తూర్ల సాయిరాం,కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వనవాసి కళ్యాణ పరిషత్ గౌరవ అధ్యక్షులు సుంకె కిష్టయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మృతి నేత్రదానంతో నలుగురు అంధులకు చూపు

- **మృతుల కుటుంబ సభ్యులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**
- **నేత్రాలను సేకరించిన ఎల్‌వీపీ వరంగల్ టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్**



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణం అంబేద్కర్ కాలనీ నివాసి అయిత సమ్మయ్య గుండె పోటుతో గురువారం రాత్రి మృతిచెంద గా యోగా మిత్రుడు యాంసాని సురేందర్ సమాచారము మేరకు యోగ గురువు నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు నేత్రదానంపై వారికి అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య మాతృమూర్తి శనిగరం లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కుటుంబ సభ్యుల సహకారంతో లక్ష్మి కండ్లను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ కు పంపించడం జరిగిందని వారు ఒకే రోజు ఇద్దరు మృతి చెందడం బాధాకరం వారు శారీరకంగా మృతి చెందిన వారి కనులు మాత్రం మరో ఇద్దరు అంధుల జీవితాల్లో కంటి చూపును ప్రసాదించిన అయితే సమ్మయ్య కుటుంబ సభ్యులైనటువంటి కూతుర్లు, అల్లుండ్లు గంధం నవ్య శ్రీ, సతీష్-ఉప్పు రావూరి దివ్యశ్రీ,మదన్-తాటి పెల్లి కావ్య శ్రీ, సతీష్ అలాగే డాక్టర్ తిరుపతయ్య లింగమూర్తి మృతురాలి కుమార్తె రమకు సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, చిటికేసి శివానందయ్య ఇమ్మడి తిరుపతయ్య, బచ్చు శివకుమార్ బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లెడ్ ఉద్దేశ్యం

- **న్యూ మిలీనియం పాఠశాలలలో ఘనంగా లెడ్ సమావేశం**
- **అతిథులను ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు**
- **అభినందించిన న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ఎం.తిరుపతి రెడ్డి**





**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం స్కూల్స్ లో శుక్రవారం ఘనంగా లెడ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు న్యూ మిలీనియం స్కూల్స్ వారిని అన్ని రకాలుగా తీర్చి దిద్దుతుందని తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో విద్యార్థులు ఇంటి వద్ద వారు తయారు చేసిన ప్రాజెక్టులను తీసుకొని వచ్చి పాఠశాలలో ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన వారు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లు వారు ప్రజెంటేషన్ చేసే విధానాన్ని చూసి ఆశ్చర్యపోయారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని ఈ విధంగా వెలికి తీసి వారిలో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తున్న న్యూ మిలీనియం స్కూల్స్ మేనేజ్మెంట్ ను అభినందించారు. క్రమశిక్షణకు మారుపేరైన న్యూ మిలీనియం విద్యా సంస్థలు విద్యార్థులకు విద్యతోపాటు ఇతర యాక్టివిటీస్ లో కూడా ప్రావీణ్యం పెంపొందించే విధంగా వారికి బోధన చేయడం ఈ పాఠశాలల ప్రత్యేకత అని వారు తెలిపారు. గతంలో కూడా న్యూ మిలీనియం స్కూల్స్ లో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం సిబ్బంది సహకారంతో చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడం సంతోషంగా ఉందని చైర్మన్ తిరుపతిరెడ్డి తెలిపారు. మా విద్యాసంస్థలను ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సహకరిస్తున్న సిబ్బందికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలను విద్యార్థులకు నేర్పుతామని భవిష్యత్తులో వారిని వివిధ స్థాయిల్లో బహుమతులు గెలుచుకునేల వారికి మా విద్యా బోధన అందిస్తామని మిలీనియం స్కూల్స్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ పి విశ్వనాథరెడ్డి వరుణ్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హజార్ ప్రియాంక ,శారద, మినహాజ్, లావణ్య, తిరుపతి రెడ్డి తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

- **త్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల డిమాండ్**




**చౌటుప్పల్,అక్టోబరు 25(నినాదంన్యూస్):** త్రిపుల్ ఆర్ 3జి నోటిఫికేషన్ భూ నిర్వాసితుల సమావేశాన్ని రైతులు బహిష్కరించి చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ త్రిపుల్ ఆర్ అల్కైన్మెంట్ మార్చాలని , బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దివిస్ ఫార్మ కంపెనీ వల్ల రైతుల నష్టపోతున్నాం కనుక వెంటనే దక్షిణం వైపు 40కి.మీటర్లపై ఎలా ఉందో ఉత్తరం కూడా 40 కిలోమీటర్ల దూరంలో ఆలన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. మున్సిపాలి టీలోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20వేలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఎకరాకు 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తామంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి ,బురుగు కృష్ణారెడ్డి ,భూ బాధితులు దబ్బటి రాములు గౌడ్, జాల శ్రీశైలం, జాల వెంకటేష్, సందగల్ల మల్లేష్, బోరం ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## రికవరీ చేసిన ఫోన్‌లు బాధితులకు అప్పగింత

- సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ ఉపయోగించి ఫోన్లు రికవరీ
- పత్రిక ప్రకటనలో తెలిపిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**కోదాడ, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని పలువురు వివిధ సందర్భాలలో తమ ఫోన్లు పోగొట్టుకుని టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్) ద్వారా 16 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి శుక్రవారం బాధ్యతలకు అప్పగించినట్లుగా తెలిపారు. ఈ అప్లికేషన్ వినియోగం ద్వారా 110 ఫోన్ లను ఇప్పటివరకు రికవరీ చేసినట్లుగా డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ టీ .రాము టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

**విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి!**

**ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి నరహరి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 25:** జిల్లా కేంద్రంలో శుక్రవారంఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయలు తక్షణమే విడుదల చేయాలని స్థానిక నారాయణపేట మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా చదువు పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఎన్ని సార్లు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ సరేనా మౌలిక సదుపాయాలు లేక సతమతం అవుతున్నారని అన్నారు.విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను, నియోజక వర్గ ఇన్చార్జిలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల కమిటీ ఏర్పాటు చేసి ఫీజు తీసుకోవాలని అన్నారు. విద్య హక్కుచట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ కుమార్,భాను ప్రకాష్,నవీన్, శివ కుమార్ వీరితోపాటు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అటవీ సిబ్బందిపై పోడుదారుల దాడి.!

- బేస్ క్యాంపు సిబ్బందికి గాయాలు
- వివరాలు వెల్లడించిన ఎఫ్ఆర్వో నరేష్







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 నినాదం న్యూస్ :** భూపాలపల్లి మండలం ఆముదాలపల్లి, పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం మూడు ట్రాక్టర్లతో చదును చేస్తున్న పనులను అడ్డుకునేందుకు వెళ్లిన అటవీశాఖ సిబ్బంది ఒకరిపై పోడుదారులు దాడికి పాల్పడిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. పోడుదారులు కర్రలతో దాడి చేయగా చెల్పూర్ అటవీరేంజి పరిధిలోని బేస్ క్యాంపు సిబ్బంది సురేష్ తలకు బలమైన గాయమయింది. ప్రస్తుతం భూపాలపల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చెల్పూర్ ఇంచార్జ్ రేంజ్ అధికారి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రిపూట మూడు డోజర్ ట్రాక్టర్లతో ఆముదాల పల్లి పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం చదను పనులు చేస్తున్నట్లు సమాచారం అందింది. శాఖ అధికారులు, సిబ్బంది పోడుదారులు చదును చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పనులు అడ్డుకుంటున్న క్రమంలో పోడుదారులు ట్రాక్టర్లతో సహా తప్పించుకునేందుకు ప్రయత్నం చేశారు. అటవీ సిబ్బంది మొదటగా రెండు ట్రాక్టర్లను అదుపు లోకి తీసుకున్నారు. మూడో ట్రాక్టర్ కొంత దూరంలో ఉండడంలో ఆ వాహనాన్ని తీసుకు రావడానికి వెళ్లిన బేస్ క్యాంపు సిబ్బంది జె. సురేష్ పై ఒకరు కర్రతో దాడి చేయగా తలకు బలమైన గాయం ఏర్పడింది. ఈ క్రమంలోని మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి వాటిని భూపాల్ పల్లి రేంజ్ కార్యాలయానికి తీసుకొచ్చారు. దాడికి పాల్పడిన మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి సంపత్, అజ్మీరా మంజు నాయక్, భూక్యా శ్రీను, పాగ సమ్మయ్య, తోట సంతోష్ లపై కేసు నమోదు చేసినట్లు రేంజ్ అధికారి నరేష్ తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ

- ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరి కృషి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం న్యూస్) :** తన విద్యా సంస్థల్లో నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి .నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం కరీంనగర్ మండలంలోని పలు విద్యాసంస్థల్లో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు .రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విద్యారంగంలో ఆల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను పట్టభద్రులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నాలుగు జిల్లాలు పర్యటించానని అన్ని వర్గాల నుండి తనకు సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ప్రస్తుతం తాను ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు నవంబర్ 6 లోపు ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు తాను మిస్డ్ కాల్ క్యాంపియన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. తాము కేటాయించిన నంబర్ కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది నేరుగా వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని అన్నారు.నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తాను రాజకీయంలోకి వస్తున్నట్టు తెలిపారు. గత కొన్నిసంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు.ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారుల వింత వైఖరి

- అధికారులకు ప్రసన్నం చేసుకుంటే ఎన్ని అక్రమ అంతస్తులైనా నిర్మించుకోవచ్చా?
- నల్లగండ్లలో అనుమతులు లేని భవన నిర్మాణాల జోరు

**మాదాపూర్ న్యూస్ (నినాదం) ప్రతినిధి :** జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అనుమతులు ప్రకారమే ఇల్లు నిర్మాణం జరుగుతుందో లేదో చూడాలి.కచ్చితంగా సెట్ బ్యాక్ నిబంధనలు పాటించాలి. ఈ నిబంధనల వలన భవనంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే సులువుగా ప్రాణాలతో బయటపడేందుకు వీలు కలుగుతుంది. ఇంకుడు గుంతలు ఏర్పాటుతో భూగర్భ జలాల వృద్ధి, చెట్లు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వీలుగా ఇంటి నిర్మాణం చేపట్టాలి.అప్పుడే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేస్తారు. నలగండ్ల గ్రామంలో నిర్ణిస్తున్న ఓ భవనానికి ఈ నిబంధనలేవీ అమలుకావడం లేదు. సెల్లార్ ఆక్రమించి దుకాణ సముదాయం నిర్మించారు. అంతటితో ఆగకుండా భవనం పైన అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇవన్నీ శేర్లింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసే జరుగుతున్నాయి.వీటిపై అనేక ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పరిశీలించి నివేదిక ఇవ్వమని జిఎచ్ఎంసీ చైన్మెన్ లకు అప్పగిస్తారు

**అసలు చైన్మెన్ జావేద్ పాత్ర ఏంటి..**

అదనపు అంతస్తుల నిర్మాణం పనులు చెరవేగంగా జరుగుతున్న ఏమి తెలియనట్లే వ్యవహరించాడు. అక్రమ నిర్మాణాలు గుర్తించి నిర్ణిత గడువులోగా రెండు నోటీసులు జారీ చేసి నిర్మాణాలు కూల్చి వేయాలి. నోటీసులు జారీ చేసి గడువు దాటిపోయిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నోటీసుల అందుకున్న సదరు నిర్మాణదారుడు నిర్మాణాలు పూర్తి చేశాడు. చర్యలు తీసుకోవలసిన అధికారులు ఎందుకనో పట్టించుకోలేదు. టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు



మామూలు సక్రమంగా అందడం వల్లనే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అనేది అందరికీ తెలిసిందే. నల్లగండ్ల తెల్లపూర్ కు వెళ్లే దారిలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని రోడ్ ఆక్రమించి కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి ఓ కార్పొరేటర్ అండదండలు ఉండడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎలాంటి



పలుకుబడి లేని వ్యక్తులు చిన్న పెంట్ హౌస్ నిర్మిస్తే హడావిడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు బడా బాబులు భవనాల వద్దకు వెళ్లడం లేదు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు జార్ కాలనీవాసులు కోరుతున్నారు.

# జిఓ 29ను రద్దు చేసి గ్రూప్ వన్ ఉద్యోగాలు నియమించాలి

**-ఓపెన్ కేటగిరి అంటే ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరి హక్కు**

**-కెమసారం తిరుపతి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి**



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం న్యూస్ ):** జీవో 29 రద్దుచేసి ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నది జీవో నెంబర్ 29 ఇది భారత రాజ్యాగానికి వ్యతిరేక జీవో ఈ జీవో వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ఉద్యోగ నియామకాల్లో తీరని అన్యాయం జరుగుతున్నది, ఈ వర్గాలకు ఓపెన్ క్యాటగిరిలో రానీయకుండా జరుగుతున్న పెద్ద కుట్ర ఓపెన్ క్యాటగిరి అంటే ఇది కేవలం ఓసిలదే కాదు ఓపెన్ క్యాటగిరి అంటే ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరి హక్కు ఆర్టికల్ 16 ప్రకారం ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు ముందుకు తీసుకు రావడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కు ఉద్యోగం, కానీ ఈ ఈడబ్ల్యూయూ రిజర్వేషన్ తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఉద్యోగాలలో తీరని అన్యాయం చేస్తున్నది దీనితో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలను రిజర్వేషన్ వరకు మాత్రమే పరిమితం చేసి ఎంత ప్రతిభ ఉన్న ఓపెన్ కేటగిరి పోస్టుల్లో రానీయకుండా చేసే కుట్ర నే జీవో నెంబర్ 29 తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీల పైన పెద్ద కుట్ర జరుగుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓపెన్ కేటగిరీలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలను ఉద్యోగ నియామకాల్లో ప్రతిభ ఉన్న రానీయకుండా చేసి ఓన్లీ రిజర్వేషన్లకే పరిమితం చేసే కుట్ర కనబడుతున్నది నూటికి పది శాతం కూడా లేని ఓసి లకు ఈ బి సి రిజర్వేషన్లు 10 శాతం కేటాయించారు మేము దీనికి వ్యతిరేకం కాదు కానీ ఓపెన్ కేటగిరీలో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికి రావలసిన ఉద్యోగాలను వారికి రాకుండా కావాలనే రిజర్వేషన్ కు పరిమితం చేస్తున్నారు. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 రద్దు చేయాలని ఎరుకల ప్రజా సమితి డిమాండ్ చేస్తున్నదన్నారు.

# విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 25:** కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో శుక్రవారం విద్యారంగ సమస్యలపై సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు పి.డి.ఎస్.యు. నాయకులు మహేష్ అధ్యక్షత వహించగా,జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఆర్థిక పరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని ,ఇంటర్ ,డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ ,ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టీ.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదివే హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్సులలో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ ,కాస్మోటిక్ చార్జీలు , స్కాలర్షిప్ లు పెంచకపోవడం పాలకులకు విద్యగరం పట్ల అలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. హాస్టల్స్ లలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ,కాస్మోట్ చార్జింగ్ పెంచకపోవడంతో పౌష్టికాహార లోపంతో కూడిన ఆహారం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నారని , హాస్టల్స్ ,రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు లేక ఇరుకు గదులలో చెప్పుకోలేని అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రం లోని గ్రూప్-1 ఉద్యోగాలకు ప్రధాన అడ్డంకిగా మారిన జీవో నెంబర్ 29 ని తక్షణమే రద్దు చేసి ,జీవో నెంబర్ 55 ప్రకారం నియామకాలు చేపట్టాలని లేకపోతే అన్ని విద్యార్థి, నిరుద్యోగ యువతను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. అనంతరం పి.డి.ఎస్.యు. స్ఫూర్తి డిగ్రీ కళాశాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కళాశాల అధ్యక్షులు కవిత , కార్యదర్శి హరికృష్ణ ,సహాయ కార్యదర్శి వెంకటేష్ ,కోశాధికారి మేఘన ,అనీల్ తోపాటు 15 మందితో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా సహకార కార్యదర్శి గౌన్,వెంకటేష్,నాయంకులు మహేష్,సాగర్,రాజు తో పాటు మిగతా నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మా రంగానికి ప్రోత్సాహకాలు అందించాలి




మాదాపూర్ న్యూస్ (నినాదం) ప్రతినిధి తెలంగాణ ఫార్మా రంగంలో పెట్టుబడులకు అనుకూలమైనదని ఫార్మా రంగం నిపుణులు,జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి తెలిపారు. ఫార్మా ఇండియా ఎక్స్ పో 2024 కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన పారిశ్రామికవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ ఈ ఎక్స్ పో ద్వారా ఎన్నో ఆవిష్కరణలు ప్రపంచానికి తెలిశాయి. ఈ ఎక్స్ పో స్ఫూర్తితో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడుతుందన్నారు.. ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్సిఇఓ స్వదేశ్ , మిలన్ ఐఇసి జెనా ప్రాజెక్ట్ డైరెక్టర్, ముజీబుదిన్ క్లినోసోల్, డాక్టర్ ఎన్ కే సెహగల్ సీనియర్ సలహాదారు డాక్టర్.వినయ్ సరికొండ జెనెసిస్ ఇన్ఫర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆర్గనైజర్లుగా వ్యవహరించారు.ప్రపంచ స్థాయి ఫార్మా ఎగ్జిబిషన్ తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ప్రారంభించడం గర్వకారణమని దుంద్ర కుమారస్వామి అన్నారు. ఈ సమ్మిట్ ద్వారా పలు టెక్నాలజీల ఆవిష్కృతమయ్యాయి అని అన్నారు.అన్నిరకాల ఉత్పత్తులు ఒకే చోటుకి చేర్చడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించడానికి విలుకలుగుతుందని అన్నారు. ప్రపంచ స్థాయి ఫార్మా కంపెనీలు, పరికరాల తయారీ,సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ కంపెనీలు ఒకే వేదికమీదకు రావడం గర్వకారణమన్నారు. ఫార్మా తయారీ రంగం వృద్ధికి ఈ వేదిక సరైన మార్గమని వివరించారు. పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి రావలసిన ప్రోత్సాకాల కోసం కృషి చేయాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటంతో పాటు దేశ తలసరి ఆదాయము పెరుగుతుంది అన్నారు..పెద్ద సంస్థలు ఈ ఈవెంట్ ను సద్వినియోగం చేసుకొని 'ప్రపంచానికి ఫార్మసీ హబ్'గా హైదరాబాద్‌ను బలోపేతం చేస్తున్నారన్నారు.'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా పేరు తెచ్చుకున్న భారతదేశం అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న 200 కంటే ఎక్కువ దేశాలకు గ్లోబల్ జెనరిక్ మెడిసిన్ సరఫరా చేస్తోందని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాక్సిన్‌ల సరఫరాలో 60 శాతం భారత్ లోనే తయారు అవుతున్నాయి.

# పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

**-నేడు చలో ఢిల్లీకి బిసిలు తరలిరావాలి**

**-రాష్ట్ర బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ పిలుపు**



**జగిత్యాల, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26 న చలో ఢిల్లీ కార్యక్రమంచేపట్టామని బిసిలు అందరూ తరలిరావాలని బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం విజయ్ భాస్కర్ జగిత్యాలలో మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద14డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వ%శీ%పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యక్రమంచేపట్టామన్నారు. బీసీ కులగణన చేపట్టి బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2 లక్షల కోట్లు బిసిల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయాలని విజయ్ భాస్కర్ కోరారు.

# దాతల సహకారం అభినందనీయం



**చేవెళ్ల అక్టోబర్(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని చేవెళ్ల మండల విద్యాధికారి పూరన్ దాస్ అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని యెనికేపల్లి గ్రామంలో ప్రాథమిక కొన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ శ్రీమతి కమల వారి కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను వితరణ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీపురన్ దాస్ సార్ మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతైనా అవసరం ఉందని అన్నారు . తనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన ఉన్న మరియు దాన గుణం కలిగిన వాళ్లలో కమల టీచర్ ఒకరని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా తాము బాగా చదువుకొని ఉన్నత స్థానం లో స్థిరపడినప్పుడు వారు ఉపాధ్యాయురాలును స్ఫూర్తిగా తీసుకొని నలుగురికి సహాయ పడాలని అన్నారు. తదుపరి మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %వీస%. మునీర్ పాషా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు వెంకటయ్య, అశ్విని కమల టీచర్ దంపతులను ను శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.

# కొడంగల్ టూ వికారాబాద్ బస్సు ప్రారంభం



**కొడంగల్ నినాదం న్యూస్:** కొడంగల్ నుండి వికారాబాద్ జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు నడుపుతున్నట్లు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రాజేష్ రెడ్డి తెలిపారు.నియోజకవర్గ ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం ప్రతిరోజూ జిల్లా కేంద్రానికి వెళ్తుంటారనీ, జిల్లా కేంద్రానికి కొడంగల్ నుండి నేరుగా బస్సు వెళ్ళకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారనీ, ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని భూలక్ష్మీ కూడలిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన బస్సు ప్రారంభించారు. పరిగి ఆర్టీసీ బస్సు డిపో నుండి బయలుదేరి కొడంగల్ కు చేరుకున్న బస్సు ప్రతిరోజూ ఉదయం 8,సాయంత్రం4 గంటలకు కొడంగల్ నుండి చిల్ముల్ మైలారం, గౌరారం, బాపల్లితాండ, నాందార్ పూర్, తుంకిమెట్ల,బొంరాస్ పేట్, నాగారం మీదుగా వికారాబాద్ కు చేరుకుంటుందనీ ఆయన అన్నారు.ప్రజలు ఈసదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములు గౌడ్,పిఎసియస్ ఛైర్మన్ జయకృష్ణ,కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెంకట్రాములు గౌడ్,మాజీ ఎంపిటీసి నర్సిములు నాయుడు పాల్గొన్నారు.

# ఫార్మా పేరుతో బలవంతపు భూసేకరణ ఖండిస్తున్నాం

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య**



ఫార్మా కంపెనీ పేరుతోనే హకింపేట్, పోలేపల్లి లగచర్ల, రోటి బండ తండా, పులిచెర్ల తాండలలో రైతుల భూములు ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడానికి వ్యతిరేకించిన రోటి బండ తండా రైతులను పోలీసుల భయభ్రాంతులకు గురిచేయడాన్ని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బొంరాస్ పేట్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ.. గత అనేక రోజుల నుండి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా రైతులు వివిధ రూపాలలో పోరాటము చేస్తున్నారు. ఆ రైతులు ఈరోజు పోలీసులు గ్రామాల్లో ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులను అంతా ఒప్పించి వారికి న్యాయమైన నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలి. కానీ అలా చేయకుండా రైతుల భూమిని ఏ విధంగానైనా ఫార్మా కంపెనీకి అప్పుజెప్పడానికి రాత్రిపూట డ్రోన్లతో సర్వే నిర్వహించి పోలీసు బలగాలతో ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూములను లాక్కోవాలని ప్రయత్నిస్తే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు . రైతులు చేసే పోరాటానికి ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఇప్పటికే ప్రత్యక్ష భాగస్వామిగా ఉండి పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కూనా శ్రీశైలం గౌడ్‌కు వినతి





**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 6 (నినాదం న్యూస్ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారం లోని తన కార్యాలయంలో కలిసి పలు వినతి పత్రాలు,ఆహ్వాన పత్రికలు అందజేశారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

# మాలల ఆత్మ గౌరవ సభను విజయ వంతం చేయండి



**చేవెళ్ల అక్టోబర్ 25(నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్లో ఈ నెల 27న జరిగే మాలల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ అన్నారు.చేవెళ్ల మండలంలోని చేవెళ్ల ఊరేళ్ళ గ్రామలలో శుక్రవారం మాలల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ను గ్రామంలోనిఅంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్థులతో కలిసి మాలల ఆత్మ గౌరవ సభ చేవెళ్ల కోఆర్డినేటర్లు రిలీజ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాలల ఆత్మ గౌరవ సభకు జిల్లా నుంచి మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సభ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి రామస్వామి, కోర్డినేటర్ లు సున్నపు ప్రవీణ్, విజయ్, మల్లేపల్లి శ్రీనివాస్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంచద్రయ్య,రాజు, మురళిదర్, శ్రీకాంత్,వంశీ, మహేష్, రాజు, జగన్, శ్రీనివాస్, సన్నీ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించండి



**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** కుతుబు ల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి సౌజన్యంతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో రాజీవ్ గాంధీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ అవిజ జమ్స్, మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్. ఈ కార్యక్రమంలో బి రంగయ్య. బి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశుగణన

**చేవెళ్ల అక్టోబర్ 25 (నినాదం న్యూస్):**-చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల గ్రామంలో 21 వ పశు గణనను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కురువ వాడలో పశుగణాన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కోళ్లు, పక్షులు సహా 16 రకాల పెంపుడు జంతువుల సమాచారం సేకరించడం జరుగుతుందని చెప్పారు. పశు గణన కార్యక్రమాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి భారతదేశ మొత్తం పశు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ పశు గణన వలన దేశంలో ఎన్ని ఆవులు గేదెలు ఎద్దులు గొర్రెలు మేకలు పందులు నాటు కోళ్లు మరియు ఇతర జంతువులు ఉన్నాయో తెలుస్తుందన్నారు. ఐదు సంవత్సరాలకు జరిగే జాతీయ పశుగణనకు పెంపకం దారులు సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు. డాక్టర్ దేవేందర్ రెడ్డి పశు వైద్యాధికారి ఆలూరు, మోహన్ రెడ్డి కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర పశుగణన గోడ పత్రిక విడుదల




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 25:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం21వ అఖిలభారత పశుగణన ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పశుగణన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ విడుదల చేశారు. జిల్లా ప్రజలు ప్రతి పశువును మీ వద్దకు వచ్చిన సిబ్బంది తో నమోదు చేయించి వారికి సహకరించగలరు. ఈ సమగ్ర పశు గణన ను చేయించడం వలన రాబోయే కాలంలో పశు వుల ఆరోగ్య పరిస్థితిమెరుగు పరిచి వాటి ద్వారా ప్రజలు ఆర్థికంగాఎదగడానికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, పశు వైద్యాధికారులు డాక్టర్ అనిరుద్, డాక్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఆవుటి శేఖర్ గిరిజనులకు క్షమాపణ చెప్పాలి

**-బిఆర్ ఎస్ నాయకులు లక్ష్మణ్**



**కొడంగల్ నినాదం, న్యూస్ :** ఫార్మా కంపనీ ఏర్పాటుకు బలవంతంగా భూసేకరణ చేయరాదని గౌరవపూర్వకంగా అడిన గిరిజనులపై కాంగ్రెస్ పార్టీ దుద్యాల మండలాధ్యక్షుడు ఆవుటి రాజశేఖర్ మాట్లాడిన మాటలు వెనక్కి,గిరిజనులకు క్షమాపణ చెప్పాలని బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఆప్యాయత ప్రేమానురాగాలతో ఒకరినొకరు వావివరుసలతో పిలుచుకునే క్రమంలో ఈప్రాంత నాయకుడు గిరిజనుల పై ఇలా దురుసుగా మాట్లాడడం సరికాదన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన 34 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు బి ఆర్ ఎస్ నేత కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో అర్హులైన 35 లబ్దిదారులకు రూ. 13,14,000/- చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి సరైన చికిత్స చేయించుకొనుటకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో దోహదపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు సాయి యాదవ్, భారత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గా రెడ్డిని కలిసిన భీమ్ భరత్

**చేవెళ్ల అక్టోబర్ 25( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (%u+××జ%) చైర్‌పర్సన్ శ్రీమతి టీ. నిర్మల జగ్గా రెడ్డి గారిని, చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సన్మానించారు.

# పర్యవేక్షణ లేక... కళావిహీనంగా



**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం.. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా యాకూత్ పురా నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ ఉద్యానాలు అధ్వానంగా మారాయి. స్థానికులకు పచ్చదనంతోపాటు ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కులు.. నిర్వహణలే మితో కళావిహీనంగా దర్శనమిస్తు న్నాయి. వాటిల్లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో సందర్శకులు అవస్థలు పడుతున్నారు. ఐ ఎస్ సదన్ డివిజన్లోని వార్డు 38 పార్కు, చౌరస్తాలోని జీహెచ్ఎంసీ పార్కుతోపాటు ఇతరప్రాం తాల్లోని ఉద్యానాలూ అభివృద్ధికి నోచుకోవడం లేదు. పార్కు ల్లోని మహిళలకు టాయిలెట్ లేక, మహిళలకు పాదచర్లకు వాకార్ ట్రాక్ మరమ్మతు చేయలేక, గడ్డి చెత్తాచెదారం తీసివేయక అధ్వానంగా కనిపిస్తు న్నాయి. దీంతో వాటిల్లోకి నడక కోసం వచ్చే వాకర్లు, ఆహ్లాదం కోసం వస్తున్న సందర్శకు లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై ఫిర్యాదు చేస్తున్నా సంబంధితశాఖ అధి కారులు పట్టించుకోవడం లేదని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా ప్రజాప్రతినిధులు, ఉన్న తాధికారులు స్పందించి పార్కుల్లోని సమస్యలను పరి ష్కరించాలని కోరుతున్నారు.

**ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వార్డు నెంబర్ 38 ఉద్యానం దుస్థితి**

. పార్కు సీనియర్ సిటిజన్ల ఉద్యానంగా పేరుగాంచింది. ప్రస్తుతమిది నిర్వహణలేమితో సమస్యలకు నిలయంగా మారింది. పార్కులోని వాకింగ్ ట్రాక్ అధ్వానస్థితికి చేరడం తో.. ఉదయం నడక కోసం వచ్చే వృద్ధులు, మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు. పార్కు ముందు కాలిబాట పరిసరాల్లోనూ చెత్తచెదారం పేరుకుపో యింది. మరోవైపు, పగిలిపోవడంతో మ్యాన్ హోల్ తేలడంతో నిల్వలతోనూ వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. ౨ ఐ ఎస్ సదన్ డివిజన్ చౌరస్తాలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కులోని వాట ర్ ఫౌంటేన్ నిరుపయోగంగా మారింది. ఇది కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇందులోకూడా వ్యర్థాలు భారీగా పేరుకుపోవ డంతో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు.. ఏపుగా పెరిగిన చెట్లకొమ్మలను సకాలంలో వాకర్ ట్రాక్ మరమ్మతు చేయలేక, మహిళలకు టాయిలెట్ లేక, చెత్త మరమ్మతు తీయలేక, నరికివేయకపోవడంతోనూ ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాకర్స్ చెబుతున్నారు.

# రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్, అక్టోబర్ 25 (నినాదం న్యూస్ ):** క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రత్యేకంగా లక్ష్యాలను సాధించే విధానాలను తెలుసుకోవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టేక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా చాలా ఆసక్తికరమైన క్రీడాగా పరిగణించడం జరుగుతున్నదని వారు చెప్పారు. ఈ క్రీడ పట్ల చాలా మంది ఆసక్తి కనపర్చడమే కాకుండా పట్టు సాధించడానికి నిష్ణాతులచే శిక్షణ పొందుతున్నారని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సహిమిస్తూ చేయూతనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోని విజేతలకు శుభాభినందనలు తెలియజేశారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే శుక్రవారం సభ

**-శుక్రవారం సభను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**జమ్మికుంట, అక్టోబర్ 25 (నినాదం న్యూస్) :** పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే మూడు నెలల కిందట శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంకట్రావు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని.. మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే సుమారు రూ. 40 వేలకు పైన అవుతాయన్నారు. మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేసి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు. భ్రూణ హత్యలు పాపమని..కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే బయటి ప్రపంచం చూడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల అయినా మగపిల్లాడు అయినా ఒకేలా చూడాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు.**

**అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్.**

ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వాటిని మహిళలు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలు అయితే కుటుంబం బాగుంటుంది అని కుటుంబం బాగుంటేనే ఊరు బాగుంటుందని తద్వారా సమాజం బాగుపడుతుందని అన్నారు మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు డిఎంహెచ్వో సుజాత జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తహసిల్దార్ కనకయ్య పలువురు అంగన్వాడి టీచర్లు పెద్ద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సభావాట్ వియాన్స్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా నాగారం గ్రామపంచాయతీ చక్రిపురం చెందిన సభావాట్ తేజశ్రీ సంపత్ కుమారుడు వియాన్స్ సాయి గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ చక్రీపురం రోడ్ నాగారంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తాత నాయనమ్మ సభావాట్ శాంతాబాయి మాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, లావద్య గోపాల్ నాయక్, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ సభావట్ శ్వేత రాజారాం నాయక్, జటావత్ నందిని రమేష్ నాయక్, మూడవత్ సుమిత్ర కిషన్ నాయక్, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబానికి బీమా అందించిన నాయకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 25(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన భూనాద్రి వెంకటస్వామి భార్య లక్ష్మి గత ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించింది. ఆమె బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉంది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబానికి హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో తెలంగాణ భవన్ ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ లీగల్ అడ్వకేట్ సోమా భరత్, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కీర్తి రెడ్డి వాసుదేవరెడ్డి రూ .2 లక్షల పార్టీ ప్రమాద బీమా మంజూరు పత్రాన్ని అందజేశారు. భీమా చెక్కను రానున్న 30 రోజుల్లో అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా కెసిఆర్ వెన్నంటే ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ కండె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

**-గురుకులానికి ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌ను కేటాయించాలి**

**-సీనియర్ స్వేరో మొగురం.రమేష్**



**కరీంనగర్, అక్టోబర్ 25 (నినాదం న్యూస్ ):** గురుకుల విద్యాలయాలు, వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను 40 శాతం పెంచాలని ఉన్నతాధి కారుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేయడం హర్షణీయ మని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సీనియర్ స్వేరో మొగురం.రమేష్ అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లను కోరారు. గురుకులల్లో చదివే విద్యార్థుల ఉత్తీర్ణతలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలను సరైన సమయంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీస్ అమరవీరులకు నివాళులుగా పోలీసులు సైకిల్ ర్యాలీ



**మణుగూరు అక్టోబర్ 25( నినాదం న్యూస్) :** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు మేడాప్రసాద్ రాజకుమార్ తిరుపతి పోలీస్ సిబ్బంది మణుగూరులో హనుమాన్ టెంపుల్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీలో నినాదాలు చేశారు. పోలీసుల ర్యాలీని పురస్కరించుకొని మణుగూరు పట్టణంలో పట్టణంలో పలు రాజకీయ పార్టీలు చెందిన నాయకులు అభిమానులు ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.... ప్రాణాలు పణంగా పెట్టి దేశాన్ని దేశంలో పౌరులను కాపాడిన పోలీస్ అమరవీరుల సేవలు శిరస్మరణీయమని అని అన్నారు. సంఘవిద్రోహశక్తుల కుట్రలు ఫలితంగా అమరులైన పోలీస్ జవానులందరికీ మనస్ఫూర్తిగా త్యాగసుమాంజలి ప్రకటించారు. దేశము దేశంలో ఉన్న సమాజం ప్రశాంత జీవనం కొనసాగిస్తున్నారు అంటే అది కేవలం జవానుల అందించిన సేవ లేనని ఆయన కొనియాడారు. అమర జవానుల త్యాగఫలాలను ఎన్నటికీ ఈ దేశం సమాజం మర్చిపోదని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. అమరులైన కుటుంబాలను పోలీసు శాఖ ఎన్నటికీ మర్చిపోదని ఆయన అన్నారు. సంఘవిద్రోహ శక్తుల పట్ల పౌర సమాజం మొత్తం ఐక్యంగా ఉండి వారిపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు పరిరక్షించడం ఒక్క పోలీసులే కాదని ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని ఆయన అన్నారు. సమాజంలో అసాంఘిక శక్తులు ఆగడాలను అరికట్టాలంటే ప్రజలంతా సహకరిస్తేనే శాంతి పద్ధతులు పరిరక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించే బాధ్యత సమాజంలో యూనిఫామ్ లేని ప్రతి పౌరుడి భుజస్కందాలపై ఉందని ఆయన గుర్తు చేశారు. అమర పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి అక్టోబర్ 25 నినాదం న్యూస్:** మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ పరిధిలో గల జిన్నెలగూడెం పాఠశాలలో 13 సంవత్సరాలు విధులు నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు, పాయం ప్రసాదరావు కు నూతన ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పట్టు శాలువులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శాంతారావు, హాజరై వారు మాట్లాడుతూ... 13 సంవత్సరాల నుంచి ఎంతోమంది ఆదివాసి గిరిజన విద్యార్థులకు విద్యను అభ్యసించి వారు ఈ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లడం గర్వించదగ్గ విషయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మర్కోడ కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్, ఆశ్రమ హెచ్ఎం బానోతు బాలు, ఎంపీపీఎస్ హెచ్ఎం రామకృష్ణ, హరినాథ్, ఇస్లావత్ నరేష్, ముత్తయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సుతారి కృష్ణ, కొమరం వెంకటేశ్వర్లు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామాచారికి ఘన నివాళులు





## అర్పించిన సిపిఐ పార్టీ ఆయన సేవలు చిరస్మరణీయం సంస్కరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని

**మణుగూరు అక్టోబర్ 25( నినాదం న్యూస్) :** గడిచిన 50 ఏళ్లుగా బొల్లోజు రామాచారి సిపిఐ పార్టీకి అందించినసేవలుశిరస్మరణీయమని ఆ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో జరిగిన రామాచారి సంస్కరణ సభలో ఆయన పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.... నిస్వార్థపరుడుగా అంకితభావంతో పార్టీకి సేవలు అందించిన రామాచారి పార్టీ గుండెల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని ఆయన అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిత్యం ఆకాంక్షిస్తూ వారి హక్కుల కోసం పార్టీ పరంగా పాలకులను నిలదీసేవాడని ఆయన పేర్కొన్నారు. పేద గిరిజన ప్రజలు ఎదుర్కొ నే సమస్యలను పరిష్కరిస్తూ అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుంచి రెండో తరం నాయకుడిగా పేరు ఉన్న రామాచారి సేవలు మరువలేనివని ఆయన అన్నారు. పార్టీలో నిబద్ధత నియమాలు పాటించే క్రమ శిక్షణ కలిగిన నాయకుడిగా పేరు ప్రతిష్టలు సాధించిన రామాచారి సేవలు ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికి మరువలేరని అని అన్నారు. మణుగూరు ప్రాంతంలో సింగరేణి ఆవిర్భావం నుంచి భూనిర్వాశితుల పక్షాన పోరాడుతూ వారికి న్యాయం జరిగే వరకూ సుదీర్ఘ పోరాటం నిర్వహించిన మహాయోధుడని ఆయన అభివర్ణించారు. అలుపెరగని పోరాట యోధుడు కార్యదీక్షతో వెనుకకు తిరిగి చూడని నేతగా పేరు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ కమ్యూనిస్టు సిద్ధాంతాలను పూర్తిగా ఆకలింపు చేసుకున్న నాయకుల్లో రామాచారి ఒకరని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితుల తరపున ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిన రామాచారి ఈ ప్రాంత పేదల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని ఆయన అన్నారు. పేద ప్రజల తరఫున ఎన్నో పోరాటాలు నిర్వహించి చట్ట వ్యతిరేకంగా పాల్పడిన నాయకులపై సుదీర్ఘ పోరాటాలు చేసి, జైలు జీవితం కూడా గడిపిన సందర్భాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రామాచారి చిన్నతనం నుండి కమ్యూనిస్టు భావాలను ఆకలింపు చేసుకుని, సిపిఐ పార్టీకి 50 ఏళ్లు తన జీవితాన్ని అంకితం చేసి సేవలందించిన రామాచారి అమరుడని ఆయన అన్నారు. పేదలకు కూడు గుడ్డ నివాసాల కోసం పోరాటప్రతిమ అనే జెండాని భుజానేసుకుని బాల్యం నుంచి సాయుధ పోరాటాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రామాచారి నాయకుడు కాదని ఒక యోధుడని పేద ప్రజలందరినీ ఒక తాటి మీదకు తెచ్చిన ఘనత ఆయనదని అని కొనియాడారు. 50 ఏళ్ల క్రితం సమాజంలో ఉన్న అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి దళితులందరినీ ఏకం చేసిన ఘనత కూడా రామాచారి అని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్పాషా మాట్లాడుతూ కష్టజీవిలకు అండగా ఉంటూ ఆప్యాయత మమకారం లాంటి సేవా గుణాలు కలిగిన రామాచారి సేవలను మర్చిపోలేని ఆయన అన్నారు. మణుగూరు పినపాక కరకగూడెం మండలాల్లో పోడు భూములు పేద గిరిజనుల హక్కు లు పార్టీ కోసం పనిచేసే వందల కుటుంబాలకు న్యాయం చేసిన వ్యక్తి రామాచారిని ఆయన అన్నారు. రామాచారి భారత కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధతగల వ్యక్తిని ఆయన భావాలు స్ఫూర్తిదాయకంగా పార్టీకి అంకితం అవుతాయని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పాతతరం నాయకుడిగా కీలక పోరాటాలు చేసి సుదీర్ఘ అనుభవం గడించిన రామాచారి సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామాచారి తనయుడు బొల్లోజు అయోధ్య చారి పుల్లారెడ్డి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్యాధికారి సంఘమిత్రకు చిరు సన్మానం



**ఆళ్లపల్లి అక్టోబర్ 25 నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సంఘమిత్ర డీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది పుష్పగుంచం అందజేసి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, మురళీమోహన్, స్టాఫ్ నర్స్ సునీత, ఏఎన్ఎం సావిత్రి, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు

### మహాసభలలో ప్రజాపోరాటాల రూపకల్పన



**కారేపల్లి అక్టోబర్ 25 (నినాదం న్యూస్):** అబివృద్ధి పనులు హామీలకే పరిమితమవుతున్నాయని తప్ప అమలుకు నోచుకోవటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. అమరజీవి కామ్రేడ్ దమ్మాలపాటి వెంకటయ్యానగర్‌లోని కామ్రేడ్స్ భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య గార్ల ప్రాంగణంలో నవంబర్ 10 న జరగనున్న సీపీఐ(ఎం) మండల మహాసభల సన్నహాక సమావేశం తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కారేపల్లి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీరు అందిస్తామన్న పాలకుల హామీ ఎప్పటికి అమలు అవుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఏజన్సీ మండలంలో సరైనా వైద్య సేవలు లేవన్నారు. 24 గంటల పీహెచ్‌సీ ఉన్న దానిలో మందుల కొరత వేధి స్తుందన్నారు. 108 వాహనం లేక వైద్యం అందక అవస్థలు పడుతు న్నారన్నారు. విద్యపరంగా కారేపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, బీసీ హాస్టల్ సొంత భవనం, 50 పడుకల ఆసుపత్రి మంజూరు చేయాలన్నారు. సింగరేణి ఓసీ సోలార్ విద్యుత్ ప్లాంట్, ఏకలవ్య స్కూల్ లలో స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ మాట్లాడుతూ గత పాలకుల తప్పిదాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సరి చేస్తూ ప్రజారంజక పాలను బాటలు వేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో కావల్సిన అభివృద్ధికి తమ వంతు ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి మంజూరు చేయిస్తామన్నారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తూ సీపీఐ(ఎం) నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందన్నారు. మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు, భూక్య రంజిత్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, బానోత్ బన్సీలాల్, యనమనగండ్ల రవి, ముక్కా సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, కరపటి సీతారాములు, మద్దెల నాగయ్య, వల్లభనేని మురళి, ఎండి ఇస్మాయిల్, కేశగాని ఉపేందర్, ముండ్ల ఏకాంబరం, కొండలరావు, బందేలి, శ్రీను, వెంకటేశ్వర్లు, బాలు, నాగేశ్వరరావు, భద్రయ్య, రాయమల్లు, పిచ్చయ్య, చందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ సమస్యలపై చిన్న చూపేలా?

**అల్వాల్, అక్టోబర్ 25 (నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం డివిజన్ నార్త్ బొల్లారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ అల్వాల్ ప్రెస్ క్లబ్ లో సమావేశంలో నార్త్ జూన్ కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కాలనీలలో ఉన్న పలు సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందన లేదని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నీ కలసి ఇటీవల ప్రజావాణిలో సమస్యలపై విన్నవించుట జరిగిందని కానీ తమ పరిధిలో లేని సమస్యలపై జోనల్ కమిషనర్ కు విన్నవించుకోవాలని ఉచిత సలహా ఇచ్చారని తెలియపరిచారు .స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని సమస్యలపై స్పందించకపోవడం శోచనీయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. నార్త్ బొల్లారం




కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా పై అధికారులకు తెలియజేసి మా కాలనీలలో సమస్యలను తీర్చుకుంటామని, లేనియెడల సమస్యల పరిష్కారం పొందుటకు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రెస్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కరుణ శ్రీ,, మాచర్ల శ్రీనివాస్, రమ్య, ఉదయ్ ప్రకాష్, పాల్గొన్నారు..

# బాజుల్లాయిగూడెంలో మద్దెల నర్సయ్య వర్ధంతి

**కారేపల్లి అక్టోబర్ 25 నినాదం న్యూస్):** కారేపల్లి మండలంలో బాజుమల్లాయిగూడెంలో శుక్రవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీని మద్దెల నర్సయ్య 19వ వర్ధంతిని నిర్వహించారు. నర్సయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి నాయకులు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వల్లేబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య మాట్లాడుతూ అనేక నిర్భంధాలను, కేసులను ఎదుర్కొన్ని పోరాటాలు నెరిపినమద్దెల నర్సయ్య ఆదర్శ జీవి అని కొనియాడారు. పోడు పోరాటంలో కీలక పాత్రపోషించి పోడుపై హక్కుల దక్కటానికి కారకుల్కెనారన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజలను మభ్యపుచ్చుతున్నాయన్నారు. ప్రజలను



వంచిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటలకు అమరుల స్ఫూర్తితో సన్నద్ధం అవుదామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, నాయకులు రాచబంటి పుల్లయ్య, శేరు వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, మద్దెల నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీల కేంద్రంలో

# శిక్షణా ఐఏఎస్‌ల సందడి....

## ముసిగిన ఐఏఎస్‌లు పర్యటన



**కారేపల్లి అక్టోబర్ 25 నినాదం న్యూస్):** కారేపల్లి మండలంలో పర్యటిస్తున్న ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ లు శుక్రవారంతో చివరిరోజు పర్యటన ఉసిరికాయలపల్లిలో జరిగింది. ఉసిరికాయలపల్లి అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన ఐఏఎస్ బృందం కేంద్రంలోని నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా 15 రకాల పోషక విలువలు కల్గిన వంటలను వండి ఐఏఎస్ బృందానికి చూపించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణిలు, చిన్న పిల్లలకు ఇస్తున్న టీకాలు ఐఏఎస్ బృందానికి వైద్య సిబ్బంది వివరించారు. ఈసందర్భంగా మహిళలలతో కలిసి తెలంగాణ రాష్ట్ర పండుక బతుకమ్మను తయారు చేసి అడి పాడారు. శిక్షణఐఏఎస్‌ల పర్యటన ముగియటంతో వారికి అధికారులు శాలువలతో సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ, అటవీశాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖలు నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల అధికారుల సేవలను ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఏపీవో రవీంద్ర ప్రసాద్, సీడీపీవో దయామణి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి ను సుందరీకరణ చేయడమే ధ్యేయంగా పనిచేస్తా..

**సంక్షేమంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటా...మేనిఫెస్టో విడుదల చేసిన గౌసుద్దీన్....**

**కారేపల్లి అక్టోబర్ 25 నినాదం న్యూస్):** మీ సేవకున్ని రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ఆదరించండి... కారేపల్లి మండలంలో అభివృద్దే ధ్యేయంగా కారేపల్లిని సుందరి కరణ చేయడమే తన లక్ష్యమని అలాగే అడబిడ్డల పెళ్ళికి కానుక ఇస్తా... పండుగలకు చీరలు పంచుతా నంటూ ఆకర్షనీయమైన మేనిఫెస్టోను విడుదల చేశాడూ కారేపల్లికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్. నిరంతరం సేవా కార్యక్రమాలతో ప్రజలలో ఉంటే గౌసుద్దీన్ గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ముందస్తుగానే సర్పంచ్ గెలిస్తే తాను చేయబోయే కార్యక్రమాలను కరపత్రం రూపంలో మేనిఫెస్టోను తయారు చేసి పంపిణి చేస్తున్నాడు. సింగరేణి గ్రామాన్ని ఆదర్శపంచాయతీగా తీర్చిదిద్దుతానని, సేవే పరమార్ధంగా నిరంతరం ప్రజలలో ఒకడిగా ఉంటానంటూ వాగ్ధానం




చేస్తూ ప్రభుత్వం నిధులతో పాటు తన సొంతంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తానని మేనిఫెస్టో లో పేర్కొన్నాడు. ప్రతి ఇంటికి మినరల్ వాటర్, సైడ్ డ్రైనేజీలు, ప్రతి గల్లికి సీసీరోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపాడు. సొంత నిధులతో ఆడపిల్ల పెళ్లి కానుక రూ.10116, బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా, దివ్యాంగులకు 10 కిలోల సన్న బియ్య, గుడిలోని పూజార్లు, మసీద్ మొజన్,మొలిసాబ్‌లకు ఏడాదికి రూ.10వేలు, గ్రామంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10వేలు అందిస్తానంటూ తన మేనిఫెస్టోలో పేర్కొన్నాడు.తనను ఆశీర్వదించండి... పదితరాలు గుర్తుండేలా అభివృద్ధి చేసి చూపుతానంటూ మేనిఫెస్టోలో తాను చేయబోయే పనులను పేర్కొన్నాడు. గౌసుద్దీన్ మేనిఫెస్టో అందరిని ఆకర్షిస్తుంది. సింగరేణి గ్రామపంచాయతీ కులలగణన అనంతరం బీసీ అవుతుందనే ధీమాతో గౌసుద్దీన్ తన ప్రచారపర్వానికి సాగిస్తున్నాడు.

# 'సరస్వతి పవర్'లో ప్రభుత్వ భూములున్నాయా?

## .సమగ్ర నివేదిక కోరిన ఉపముఖ్యమంత్రి

అమరావతి: పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో జగన్ కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అటవీ భూములు



ఏమైనా ఉన్నాయా అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. అటవీ భూములుంటే.. ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో నివేదిక ఇవ్వాలని శుక్రవారం ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పవర్‌కు 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయని వార్తలు వెలువడిన నేపథ్యంలో ఈ అంశంపై వారితో ఆయన చర్చించారు. వాటిలో ప్రభుత్వ, అటవీ భూములు, జలవనరులు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. దీంతో పాటు పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించారు. ఈ అంశాలపై అటవీ, రెవెన్యూ, పీసీబీ తదితర శాఖల ఉన్నతాధికారులతో త్వరలో సమీక్షించాలని పవన్ నిర్ణయించారు.

# టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సూచించారు. శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పట్టభద్రుల ఓట్ల నమోదుకు వచ్చేనెల 6 ఆఖరు తేదీ అని, ఆలోగా ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు పార్టీల నేతలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, మండలాల వారీగా కమిటీలతో ముందుకెళ్లాలన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో మంచి మెజారిటీతో కూటమి అభ్యర్థులు గెలిచేలా నేతలు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు పార్టీలు కలిసి పనిచేయడం వల్లే ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం ఓట్లు సాధించామని చంద్రబాబు గుర్తుచేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నామని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాగా, ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని 'జాబ్ ఫస్ట్' విధానంతో ఉద్యోగ కల్పనకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు ముందుకేస్తున్నామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలంతా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 'మనం పనిచేయాల్సింది ఇప్పటి కోసమే కాదు, 2029లోనూ మళ్లీ ఎన్డీయే గెలుపే లక్ష్యంగా పనిచేయాలి' అని పేర్కొన్నారు.